క్లుప్తంగా

జోరుగా అడ్మిషన్లు



అడ్మిషన్ల కోసం వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులు

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని కల్లివెట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అడ్మిషన్లు జోరుగా సాగుతున్నాయని ప్రధానోపాధ్యాయులు రూపేష్‌కుమార్ తెలిపారు. విద్యార్థుల సంఖ్య పెరుగుతోందని అలాగే డ్రాపౌట్స్‌ను గుర్తించి వారందరినీ తిరిగి స్కూళ్లలో చేర్పించేందుకు తల్లిదండ్రులను చైతన్యపరుస్తున్నట్టు చెప్పారు. అలాగే వారికి స్కూళ్లలో ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలు, మధ్యాహ్న భోజనం..మొదలైన వాటి గురించి తెలియజేస్తున్నట్టు తెలిపారు.

పౌష్టికాహారంపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న కార్యకర్త ప్రమీలమ్మ

బుచ్చినాయుడుకండ్రిగ: స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో కార్యకర్త ప్రమీలమ్మ శనివారం పిల్లల తల్లులకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. కేంద్రాల్లో పిల్లలను చేర్పాలని, గర్భిణులు, బాలింతలు తప్పనిసరిగా పౌష్టికాహారాన్ని తీసుకోవాలని కోరారు. పౌష్టికాహారాన్ని తీసుకోవడం వలన ఆరోగ్యవంతమైన శిశువుకు జన్మనిస్తారని తెలిపారు. బాలింతలు, గర్భవతులు, పిల్లలు పాల్గొన్నారు.

ఇంటర్‌లో చేర్పించాలని కరపత్ర ప్రచారం



కరపత్ర ప్రచారం చేస్తున్న శ్రీవల్లి తదితరులు

నారాయణవనం: బాలికల ఉన్నత పాఠశాలలో నూతనంగా ప్రారంభించిన జూనియర్ కళాశాలలో విద్యార్థులను చేర్పించాలని పీఎంసీ చైర్‌పర్సన్ శ్రీవల్లి కరపత్ర ప్రచారం చేశారు. నారాయణవనంలో పదో తరగతి పాసైన విద్యార్థుల ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడారు. సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కృషితో బాలికల ఉన్నత పాఠశాలకు అనుబంధంగా జూనియర్ కళాశాలను, ఆరుగురు అధ్యాపకులను ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. ఈఏడాది నుంచి ప్రారంభమయ్యే కళాశాలలో తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించాలని కోరారు.

హౌసింగ్ ఏఈగా ఆలీ



తొట్టంబేడు (శ్రీకాళహస్తి): హౌసింగ్ ఏఈగా ఎస్‌కె.ఆలీ శనివారం బాధ్యతలు స్వీకరించారు. శ్రీకాళహస్తి రూరల్ హౌసింగ్ ఏఈగా ఉన్న ఆయన ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న ఏఈ సుబ్రమణ్యం శ్రీకాళహస్తి రూరల్‌కు బదిలీపై వెళ్లారు. ఆలీ మాట్లాడుతూ, మండలంలో జగనన్న గృహ నిర్మాణాలను వేగవంతం చేస్తామన్నారు.

అంగన్‌వాడీ సూపర్‌వైజర్‌గా రత్నమ్మ



ఏర్పేడు: అంగన్‌వాడీ సూపర్‌వైజర్‌గా రత్నమ్మ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న పావనశ్రీ తొట్టంబేడుకు బదిలీపై వెళ్లారు. బుచ్చినాయుడుకండ్రిగ మండలం నుంచి రత్నమ్మ ఇక్కడికి బదిలీపై వచ్చారు.

అంతర్గత బదిలీలు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో పలువురు అధికారులు, ఉద్యోగులను అంతర్గత బదిలీలు చేస్తూ శనివారం ఈఓ సాగర్‌బాబు ఆదేశాలు జారీ చేశారు. మొత్తం 34మందిని ఒక విభాగం నుంచి మరో విభాగానికి బదిలీ చేశారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

ఏర్పేడు: మండలంలోని పాపానాయుడుపేట వద్ద అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు ఏర్పేడు సీఐ శ్రీహరి శనివారం రాత్రి తెలిపారు. ఇసుక రవాణాకు ముందుగా అనుమతులు పొందాలని స్పష్టం చేశారు.

ఆలయాల్లో అమావాస్య పూజలు

నారాయణవనం: పలు ఆలయాలలో శనివారం అమావాస్య పూజలను నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నప్రసాదాలను వితరణ చేశారు. స్థానిక వీరరాఘవ దేవస్థానం, కైలాసనాథకోని శివశక్తి, కంచి ఆశ్రమాలలో, సొరకాయల స్వామి ఆలయంలో ఈ పూజలు చేశారు.

రోడ్డుప్రమాదంలో వ్యక్తి మృతి



కిరణ్(ఫైల్)

రేణిగుంట : స్థానిక సీబీ ఐడీ కాలనీ వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. వివరాలు.. మండలంలోని పిల్లపాళానికి చెందిన కిరణ్(39) మొబైల్ దుకాణం నడుపుకుంటున్నాడు. ఈ క్రమంలో కూరగాయలు కొనేందుకు ద్విచక్రవాహనంపై రేణిగుంటలోని వారపు సంతకు వెళ్లాడు. తిరిగి వస్తుండగా టిప్పర్ ఢీకొనడంతో అక్కడికక్కడే మరణించాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తిరుపతి ఎస్వీ వైద్య కళాశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ ధర్మారెడ్డి తెలిపారు. లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నట్టు చెప్పారు.

జగనన్న ఆణిముత్యాలకు సన్మానం



కేవీబీపురం : విద్యార్థులను సత్కరిస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం, గవర్ల కృష్ణయ్య



శ్రీకాళహస్తి : బాబు అగ్రహారంలో..

కేవీబీపురం: పదవ తరగతి, ఇంటర్మీయెట్ పరీక్షల్లో నియోజకవర్గ స్థాయి ర్యాంకులు సాధించిన ఆదర్శ, కేజీబీవీ, రాగిగుంట, కోవనూరు, కేవీబీపురం జెడ్పీ హైస్కూళ్ల విద్యార్థినీ విద్యార్థులను శనివారం జగనన్న ఆణిముత్యాల కార్యక్రమం పేరిట సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఘనంగా సన్మానించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ప్రతిభావంతులకు నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో..

శ్రీకాళహస్తి: పట్టణంలోని బాబు అగ్రహారం మున్సిపల్ హైస్కూలులో 10వ తరగతిలో అత్యధిక మార్కులు వచ్చిన విద్యార్థులను శనివారం ఘనంగా సన్మానించారు. ఈ స్కూలులో కె.కౌషిత 562, షేక్ అఫ్రీన్ 539, షేక్ ఎంఎ. సుమయ సుల్తానా 526 మార్కులు సాధించారు. వీరితోపాటు వారి తల్లిదండ్రులను ప్రధానోపాధ్యాయులు జ్ఞానప్ప సన్మానించారు.ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పుదుకుప్పంలో..

సత్యవేడు: పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన పుదుకుప్పం ఉన్నత పాఠశాల(తమిళం) విద్యార్థులకు శనివారం హెచ్‌ఎం భారతి, ఎంపీటీసీ శరవణన్, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ కుమార్ నగదు ప్రోత్సాహకాలు అందజేసి సన్మానించారు. తొలి మూడు స్థానాల్లో నిలిచిన శ్యాం, సంధ్య, రోసిలకు నగదు, ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. వీరిని స్ఫూర్తిగా తీసుకుని ఇతర విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి స్కూలుకు, గ్రామానికి పేరు తేవాలని ఎంపీటీసీ ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు జయంతి, ప్రేమ్‌కుమార్, ఆంథోని, పాండియన్, వ్యాయామోపాధ్యాయురాలు గ్రేస్ ప్రతిమ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నారాయణవనంలో..

నారాయణవనం: స్థానిక బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో శనివారం జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం నిర్వహించారు. తొలి మూడు స్థానాల్లో నిలిచిన టెన్త్ ప్రతిభావంతులకు వరుసగా రూ.3వేలు, రూ.2వేలు, రూ.వెయ్యి చొప్పున నగదు ప్రోత్సాహక బహుమతులతోపాటు పతకాలు, సర్టిఫికెట్లను అందజేశారు. ఎంఈఓ భారతి, హెచ్‌ఎంలు భాస్కర్‌బాబు, శశికళ మాట్లాడారు.విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు రామన్, చీరాలయ్య, గురుస్వామి, మోహన్, పేరెంట్స్ కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పిచ్చాటూరు మండలంలో..

పిచ్చాటూరు: మండలంలో శనివారం జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్థానిక జెడ్పీ హైస్కూల్లో టెన్త్ ప్రతిభావంతులు సి.సింధు, అఖిల, రిషిభకు, అలాగే పులింగుంట జెడ్పీ హైస్కూలులో సంధ్య , వేదాక్షరి, కమలయాణికి వరుసగా రూ.3వేలు, రూ.2వేలు, రూ.వెయ్యి చొప్పున నగదు ప్రోత్సాహక బహుమతులతోపాటు పతకాలు, ప్రశంసాపత్రాలను వైఎస్‌ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కేవీ భాస్కర్ నాయుడు, ఎంపీటీసీ సభ్యురాలు రాఘవమ్మ, హెచ్‌ఎంలు అందజేశారు. పిచ్చాటూరు విద్యార్థినులకు భాస్కర్‌నాయుడు అదనంగా వెయ్యేసి చొప్పున ముగ్గురికి అందజేశారు. ఈ వేర్వేరు కార్యక్రమాల్లో హెచ్‌ఎంలు గిరిప్రకాష్, రామ్మూర్తి, పీఎంసీ చైర్మన్ శంకర్, వైఎస్‌ఆర్ సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి గజేంద్ర, నాయకులు చలపతిరాజు, సుబ్రమణ్యం, పీఈటీ అములు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సత్యవేడు : పుదుకుప్పంలో..



నారాయణవనం బాలుర ఉన్నత పాఠశాలలో..



నారాయణవనం బాలికల ఉన్నత పాఠశాలలో..



పిచ్చాటూరులో..



పిచ్చాటూరు : పులిగుంటలో..

23 నుంచి 'జగనన్న సురక్ష'

- విజయవంతం చేయాలని అధికారుల పిలుపు
- నెలరోజుల పాటు కార్యక్రమాలు

సత్యవేడు/వరదయ్యపాళెం/తొట్టంబేడు,/పిచ్చాటూరు: ప్రజా సమస్యలను సంతృప్తికర స్థాయిలో పరిష్కరించడం, అర్హులందరికీ పథకాల ఫలాలు అందించడమే లక్ష్యంగా ఈనెల 23 నుంచి జూలై 23 వరకు 'జగనన్న సురక్ష' కార్యక్రమాన్ని మండలంలో పటిష్టంగా అమలు చేయడానికి ప్రణాళిక రూపొందించుకోవాలని ఎంపీడీఓలు, తహసీల్దార్లు ఆదేశించారు. 'జగనన్న సురక్ష'పై శనివారం సత్యవేడు, వరదయ్యపాళెం , తొట్టంబేడు, పిచ్చాటూరు మండల కేంద్రాల్లో సచివాలయ కార్యదర్శులు, పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఏఎన్‌ఎంలు, మహిళా పోలీసులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అధికారులు మాట్లాడారు. ఈ నెల 23న ముఖ్యమంత్రి ప్రారంభించనున్న జగనన్న సురక్ష పథకాన్ని మండలంలో అన్నిశాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ వలంటీర్ల సమన్వయంతో విజయవంతం చేయాలన్నారు. 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమానికి అనుబంధంగా జగనన్న సురక్షను తీసుకువచ్చారన్నారు. ప్రతి గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, ప్రతి ఇంటికీ వెళ్లి ఈ కార్యక్రమం గురించి వివరించాలన్నారు. ఆయా గ్రామాల్లో ప్రజలు ఇచ్చే ఏ వినతులనైనా తీసుకుని పరిష్కరించాలన్నారు. మండలంలో రెండు బృందాలు సచివాలయాల పరిధిలోని గ్రామాల్లో 'జగనన్న సురక్ష' కార్యక్రమాలు నిర్వహిస్తాయన్నారు. మొదటి బృందం, రెండవ బృందంలో అధికారులతో పాటు ఎవరెవరు ఉంటారో వివరించారు. వలంటీర్లు 50 ఇళ్లకు ముందుగా వెళ్లి వారికి అవసరమైన సర్టిఫికెట్లు ఏమి కావాలో గుర్తించి సెక్రటరీలకు తెలియజేసి యాప్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో ఇంటిగ్రేటెడ్, ఆదాయ, జనన, మరణ, వివాహ, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లే కాకుండా ఆస్తుల బదలాయింపు, మొబైల్ నెంబరుకు ఆధార్ అనుసంధానం, కౌలు రైతు సర్టిఫికెట్లు మొదలైనవి ఎలాంటి రుసుం వసూలు చేయకుండా ఉచితంగా అందజేయాలన్నారు. ఫీజు లేకుండా ఉచితంగా అందజేయాలని వివరించారు. ఆయా గ్రామాలకు కేటాయించిన రోజున సచివాలయ పరిధిలో ప్రత్యే డెస్కులు ఏర్పాటు చేయాలన్నారు. నెల పాటు ఈ కార్యక్రమం నిర్వహించి విజయవంతం చేయాలన్నారు. సత్యవేడు, వరదయ్యపాళెం, తొట్టంబేడు ఎంపీడీఓలు ఎన్.చంద్రశేఖర్, ఎంపీడీఓ సుబ్రమణ్యం రాజు, సురేష్ బాబు, తహసీల్దార్లు గౌరిశంకర రావు, ఈఓపీఆర్డీలు బసిరెడ్డి, తరుణాక్షిరెడ్డి, శ్రీదేవి,,, సూపరింటెండెంట్ రాధారాణి, డిప్యూటీలు వెంకటేశ్వర్లు, రవికుమార్, మునికుమార్, సీనియర్ అకౌంటెంట్ శివయ్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సత్యవేడు : మాట్లాడుతున్న ఎంపీడీఓ చంద్రశేఖర్



వరదయ్యపాళెం : అధికారులతో సమీక్షిస్తున్న ఎంపీడీఓ, తహసీల్దార్



తొట్టంబేడులో మాట్లాడుతున్న ఎంపీడీఓ సురేష్‌బాబు



పిచ్చాటూరు : సచివాలయ ఉద్యోగులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఉయ్యాలసేవలో కల్యాణ వెంకన్న

నారాయణవనం: పద్మావతీ సమేత కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం సాయంత్రం దేవేరులకు ఉయ్యాలసేవ నిర్వహించారు. తొలుత సుప్రభాత సేవతో ఆలయాన్ని తెరచిన అర్చకులు నిత్యకైంకర్యాలను పూర్తి చేశారు. ఉదయం నుంచి భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఆర్జితం అధికారి భరత్, జమేదార్ రాజశేఖర్ పర్యవేక్షించారు.



ఉయ్యాలసేవలో ఉభయ నాంచారులతో వెంకన్న

ఆంగ్లంలో బోధనపై ముగిసిన శిక్షణ

శ్రీకాళహస్తి : ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధనపై అధ్యాపకులకు నిర్వహిస్తున్న రెండో విడత శిక్షణ తరగతులు శనివారం ముగిశాయి. స్థానిక ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో నోడల్ రిసోర్స్ సెంటర్ పరిధిలోని 8 కాలేజీలకు చెందిన 50 మంది అధ్యాపకులకు వారం పాటు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ముగింపు సమావేశంలో ఏపీ కళాశాలల విద్యా కమిషనర్ పోలా భాస్కర్ వర్చువల్‌గా మాట్లాడారు. ఆంగ్ల మాధ్యమ నిపుణులతో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానాల్లో ఇస్తున్న శిక్షణతో అధ్యాపకుల్లో బోధనా సామర్థ్యం పెరుగుతుందన్నారు. మెరుగైన బోధన అందడంతో విద్యార్థులు జాతీయంగా, అంతర్జాతీయంగా మంచి ఉపాధి అవకాశాలు పొందగలుగుతారని తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ వై.నాగరాజానాయుడు మాట్లాడుతూ ఇంగ్లిష్ మీడియంలో విద్యాబోధన, వ్యక్తిత్వ వికాసానికి అవసరమైన నైపుణ్యాలను శిక్షణ ద్వారా అధ్యాపకులకు అందించినట్లు వెల్లడించారు. సెల్ఫ్ అవేర్‌నెస్, గ్రోత్ మైండ్‌సెట్, ఇంగ్లిష్ స్పీకింగ్ స్కిల్స్, ఎఫెక్టివ్ కమ్యూనికేషన్ తదితర అంశాలపై శిక్షణ ఇచ్చామన్నారు. ఈ నెల 19నుంచి 3వ విడత శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రోగ్రాం కో-ఆర్డినేటర్, ఎన్‌ఆర్‌సీ కో-ఆర్డినేటర్ నరసింహ వర్మ, వైస్ ప్రిన్సిపల్ మురళి, గంగారామ్, బాపనయ్య, శ్రీను, రమేష్, గిరిజమ్మ, సతీష్ పాల్గొన్నారు.

నేడు గంగజాతర చాటింపు

శ్రీకాళహస్తి: స్థానిక పానగల్‌లో ఈ నెల 20, 21న గంగజాతర నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం రాత్రి 10గంటలకు పానగల్ గంగమ్మ ఆలయం ముందు చాటింపు వేయనున్నట్టు కమిటీ సభ్యులు తెలిపారు.

జగనన్న విద్యా కానుక పంపిణీ



కారూరులో జగనన్న విద్యాకానుక పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు, టీచర్లు

పిచ్చాటూరు: మండలంలోని కారూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం జగనన్న విద్యాకానుకను అధికారులు, ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బాలాజి, సర్పంచ్ నారాయణమ్మ, ఎంపీటీసీ సభ్యులు వేలు, పేరెంట్స్ కమిటీ చైర్‌పర్సన్ పునిద, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలు



బుచ్చినాయుడుకండ్రిగలోని ఆర్‌బీకేలో ఉన్న పచ్చిరొట్ట విత్తనాలు

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని రైతు భరోసా కేంద్రాలలో రైతులకు సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలను పంపిణీ చేస్తున్నట్టు వ్యవసాయాధికారి భారతి శనివారం తెలిపారు. ఈ విత్తనాలను పొలాల్లో వేస్తే భూమిలో సత్తువ పెరుగుతుందని చెప్పారు. 50 శాతం రాయితీపై 10 కేజీల జీలగలు రూ.395లకు, 10 కేజీల జనుములు రూ.420 లకు, 10 కిలోల పిల్లిపెసర 50 రూ. 485 లకు పంపిణీ చేస్తున్నామన్నారు. వీటిని బయోమెట్రిక్ విధానంలో ఇస్తున్నామని, ఇవి కావలసిన రైతులు ఆధార్ కార్డు, పట్టాదారు పాసుపుస్తకాలు తేవాలన్నారు. పీఎం కిసాన్ పథకం లబ్ధి పొందడానికి తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీఈఓ రేవతిపాల్గొన్నారు.

ఎంపీపీల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా హరిప్రసాద్



నియామక పత్రాన్ని అందుకుంటున్న రేణిగుంట ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి

రేణిగుంట: ఎంపీపీల సంఘం తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శిగా రేణిగుంట ఎంపీపీ కలపాటి హరిప్రసాద్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తిరుపతిలో జరిగిన ఎంపీపీల సంఘ సమావేశంలో రాష్ట్ర ఎంపీపీల యూనియన్ కన్వీనర్ మేకల హనుమంతరావు అధ్యక్షతన నూతన కమిటీని ఎన్నుకున్నారు. యూనియన్ జిల్లా అధ్యక్షురాలిగా వెంకటగిరి ఎంపీపీ తనూజరెడ్డిని ఎన్నుకోగా, ప్రధాన కార్యదర్శిగా రేణిగుంట ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డిని ఎంపీపీలందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయన్ను పలువురు అభినందించారు.

అభివృద్ధికి బలమైన పునాది

- విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు పెద్దపీట
- సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

కేవీబీపురం: విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు తమ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పెద్దపీట వేయడంతో ఆ రంగాల్లో అభివృద్ధికి బలమైన పునాదులు పడ్డాయని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. శనివారం మండలంలోని తిమ్మసముద్రం సచివాలయం పరిధిలోని కొత్తూరులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను పలకరించారు. ఆయా కుటుంబాలు పొందిన పథకాల లబ్ధిని సంక్షేమ బావుటా బుక్‌లెట్లతో వివరించారు. గ్రామంలోని 211 కుటుంబాలకు ప్రభుత్వ పథకాల రూపేణా సుమారు రూ.4.21 కోట్ల లబ్ధి చేకూరిందని చెప్పారు. విద్య, వైద్య, వ్యవసాయ పథకాల పరంగా ఈ మొత్తం లబ్ధిదారులకు అందడం ఆనందంగా ఉందన్నారు.

వలంటీర్ల పనితీరు భేష్

తిమ్మసముద్రం, కొత్తూరు సెగ్మెంట్లలో పనిచేస్తున్న వలంటీర్లపై ఎమ్మెల్యే ప్రశంసలు కురిపించారు. స్థానిక టీడీపీ మూకలు వారి విధులకు అవరోధాలు కలిగిస్తున్నా లెక్కచేయకుండా టీడీపీ నేతల కుటుంబాలకు సైతం ప్రభుత్వ పథకాలను చేరవేశారని అభినందించారు.

నియోజకవర్గ టీడీపీ నాయకురాలికి లబ్ధి

గ్రామానికి చెందిన టీడీపీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు వరలక్ష్మి కుటుంబానికి అమ్మఒడి, సున్నావడ్డీ, వైఎస్సార్ ఆసరా..ఇత్యాది పథకాల ద్వారా సుమారు రూ.60 వేల వరకు ఆమె లబ్ధి పొందారని ఎమ్మెల్యే వెల్లడించారు.

ఎమ్మెల్యే దృష్టికి సమస్యలు

తాగునీరు, రోడ్లు, డ్రైనేజి సమస్యలను గ్రామస్తులు ఎమ్మెల్యేకు నివేదించారు. దీనిపై ఆయన స్పందించారు. తాగునీరు సక్రమంగా అందేలా పైపులైన్లు వేయాలని, ఇప్పటికే మంజూరైన మురుగు కాలువలు, రోడ్ల పనులను ప్రారంభించి త్వరగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ గవర్ల కృష్ణయ్య, ఎంపీపీ మునిలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యురాలు మునెమ్మ, నేతలు నందకుమార్, లాల్‌బాబు యాదవ్, డేగా మునస్వామి, రామచంద్రారెడ్డి, దామురెడ్డి, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు బొర్రా మాధవిరెడ్డి, ముదిరాజ్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ ధనుంజయరెడ్డి, ఎంపీటీసీలు సుబ్బన్న, బొబ్బిలి వసంత, సుధాకర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.



కొత్తూరులో లబ్ధిదారురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆదిమూలం

ప్రజా సంక్షేమమే జగనన్న ధ్యేయం



ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

శ్రీకాళహస్తి: ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శనివారం రాత్రి పోలి సచివాలయం పరిధిలోని ఆంజనేయపురం, మాధవగిరిపల్లె, వాంపల్లెలో ఆయన పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను పలకరించారు. ఆయా కుటుంబాలు పొందిన పథకాల లబ్ధిని బుక్‌లెట్లతో తెలియజేశారు. సమస్యలపై ఆరా తీశారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు నాయుడు, రామనాథంనాయుడు, ఈశ్వరయ్యానాయుడు, సుబ్బరాయులు, చంద్రయ్య దొర, గురవయ్య, తిరుపాల్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

అనుమతుల మేరకే గ్రావెల్ క్వారీలు

- మైన్స్ ఏడీ ప్రకాష్‌రావు

వరదయ్యపాళెం: మండలంలో గ్రావెల్ క్వారీలు అనుమతుల మేరకే నిర్వహించాలని మైన్స్ ఏడీ ప్రకాష్‌రావు స్పష్టం చేశారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గౌరీశంకరరావు అధ్యక్షతన ఎంపీడీఓ సుబ్రమణ్యం రాజు, ఇరిగేషన్, పోలీస్, పంచాయతీరాజ్ శాఖలతో ఆయన సమీక్షించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు అనుమతులు ఉన్న క్వారీల నుంచి రాయల్టీ బిల్లులు ఉన్నవారు మాత్రమే గ్రావెల్ తరలించాలని, నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం బత్తలవల్లం పెద్ద చెరువు నుంచి గ్రావెల్ తరలింపుపై స్థానికుడు ఓడూరు ఉజ్వల్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదుపై కూడా విచారణ చేశారు. అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న పక్షంలో తక్షణమే పోలీస్, ఇరిగేషన్ శాఖలు స్పందించి తమ దృష్టికి తేవాలని సూచించారు. సమావేశంలో ఇరిగేషన్ ఏఈ బాబు, ఎస్‌ఐ నాగార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో సమీక్షిస్తున్న మైన్స్ ఏడీ ప్రకాష్‌రావు

జూనియర్ కళాశాలలో దారి సమస్య పరిష్కారం

- ఆక్రమణల నుంచి కాలేజీ స్థలానికి విముక్తి

వరదయ్యపాళెం: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వెళ్లే ప్రధాన మార్గంలో నెలకొన్న దారి సమస్యను తహసీల్దార్ గౌరిశంకరరావు చొరవతో పరిష్కరించారు. నాడు-నేడు కింద కళాశాలకు ప్రహరీగోడ మంజూరు చేయడంతో నిర్మాణ పనులకు పూనుకున్నారు. ఈ నేపథ్యంలో ప్రధాన ద్వారం వద్ద నిర్మించాల్సిన ఆర్చి వద్ద సమస్య తలెత్తడంతో ప్రిన్సిపల్ పద్మావతి, తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసింది. స్పందించిన ఆయన సర్వే సిబ్బందితో వెళ్లి ఆక్రమణకు గురైన కాలేజీ స్థలాన్ని గుర్తించి సమస్యను పరిష్కరించారు. యథావిధిగా కాలేజీకి కేటాయించిన స్థలంలో పనులు చేసుకోవాలని ప్రిన్సిల్‌కు సూచించారు. అలాగే కళాశాలకు సమీపంలో అక్రమ నిర్మాణ పనులను తక్షణమే నిలిపివేయాలని హెచ్చరించారు. ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణం చేపడుతున్న వారికి నోటీసులు ఇవ్వాలని స్థానిక వీఆర్వోను ఆదేశించారు. ఆయన వెంట తహసీల్దార్ రమణయ్య, ఆర్‌ఐ వేణుగోపాల్ ఉన్నారు.



ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఆక్రమణకు గురైన స్థలాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ గౌరిశంకరరావు

30 పనులకు రూ.73 లక్షలు మంజూరు

సత్యవేడు: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించిన గ్రామాలకు విడుదలైన నిధులు వినియోగించి త్వరితగతిన నీటి వసతి పనులు పూర్తి చేయాలని ఎస్ఈ విజయ్‌కుమార్ అన్నారు. శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులతో ఆయన సమీక్షించారు. పంచాయతీలలో డ్రైన్లు, పైప్ లైన్ల పనులు పూర్తి చేయాలన్నారు. మండల పరిధిలో 30 పనులకు రూ.73 లక్షలు మంజూరు చేశారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎన్.చంద్రశేఖర్, డీఈ ఎం.మురళీధర్, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న విజయ్‌కుమార్